పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 4 సంచిక: 2 ఫిబ్రవరి 2016 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

మీ సలహాలు, సందేహాలు, మరియు
ఫిర్యాదుల కొరకు సంప్రదించగలరు

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony, Saidabad,
Hyderabad - 500059.
Phone: 9030557865
www.paighamehidayath.tk

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

విషయసూచిక

ఖుర్‌ఆన్ సందేశం
సూరే లహబ్ (5)

హదీస్ సందేశం
సాన్నిహిత్యానికి ఆధారం (7)

ఆదర్శ జీవిత చరిత్ర
యస్రబ్ కాదు మదీనా (10)

నియమ నిబంధనలు
శుచీ శుభ్రతల నియమాలు (12)

ప్రత్యేక వ్యాసం
ఇస్లాం, జిహాద్, ఉగ్రవాదం (16)

సందేహాలు – సమాధానాలు
బ్యాంక్ వడ్డీ తో ట్యాస్ (25)

దర్శ ఖుర్‌ఆన్
సూరే లహబ్ 27

దర్శ హదీస్
ఉన్స్ వ ముహబ్బత్ 29

దర్శ సీరత్
యస్రబ్ నహీ మదీనా 32

దర్శ మసాయిల్
పానీ కే మసాయిల్ 34

ఖుసూసీ ముజ్మూన్
ఇస్లాం, జిహాద్, దెహ్‌షత్‌గర్దీ 37

సవాలోం కా జవాబ్
సూద్ సే ట్యాక్ 49

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.



సూరే లహబ్

మక్కా నగరములో అవతరింపబడిన ఈ సూరా లో 5 వచనములు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ وَّتَبَّ ①

1. అబూ లహబ్ చేతులు నశించుగాక, అతడు నాశనమైపోయాడు.

"అబూ లహబ్" వరుసలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి బాబాయి అవుతాడు. ఇస్లాం వైపుకు ఆహ్వానించడం ఆరంభించాక అతడు వారికి భద్ద శత్రువుగా మారాడు, రకరకాలుగా వారిని హింసించసాగాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తొలిసారిగా తమ కుటుంబీకులను సఫా గుట్ట వద్ద జమచేసి వారిని ఇస్లాం ధర్మము స్వీకరించుటకు అహ్వానించినప్పుడు ఆ మూర్ఖుడు ఈ విధంగా పలికాడు "తబ్బన్ లక ! అలిహాజా జమత్‌తనా?" అంటే "నువ్వు నాశనంగాను !ఇందుకా నువ్వు మమ్మల్ని ఇక్కడ జమచేసింది." ఇతడి ఈ మాటలకు జవాబుగా ఈ సూరా అవతరించింది. ఈ సూరా ఆరంభంలో అబూ లహబ్‌ను శపించడం జరిగింది "దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కాదు, అబూ లహబ్ చేతులు నాశనం గాను". (అరబ్‌ల పరిభాషలో చేతులు నాశనం కావడం అంటే మనిషి పూర్తిగా నాశనం కావాలని అర్ధం). ఆ తరువాత దైవ ప్రవక్తను అనరాని మాటలు అన్న ఇతడు ఇక నాశనం కావడం ఏమిటి అతడు నాశనం అయిపోయినట్లే. అతడి వినాశనం తధ్యం. బదర్ సంగ్రామము చోటుచేసుకున్న 7 రోజుల తరువాత అతడికి 'అదసహ్' అనే వ్యాధి సోకింది. 'అంటు' మొదలగు మూఢనమ్మకాలు గల ఆనాటి అరబులు 'అదసహ్' వ్యాధి సోకినవారిని కనీసం ముట్టుకునేవారు కూడా కాదు. అతడు అదే వ్యాధితో మరణించాడు. మరియు అతడి శరీరము నుండి చాలా ఘోరమైన దురువాశన రావడం మొదలైంది. చివరికి జనం వాడి శవాన్ని కర్రతో ఓ గుంటలోకి దొల్లించి పూడ్చేశారు. (రూహుల్ మఆనీ)

مَآ اَغۡنٰى عَنۡهُ مَالُهٗ وَمَا كَسَبَ ؕ﴿۲﴾

అతడి ధనము, అతడు సంపాదించినది ఏదియూ అతడికి పనికిరాలేదు.

سَيَصۡلٰى نَارًا ذَاتَ لَهَبٍ ۚ﴿۳﴾

అతడు త్వరలో ప్రజ్వలించే అగ్నిలో ప్రవేశిస్తాడు.

'ప్రజ్వలించే అగ్ని'ని అరబులు "లహబ్" అంటారు. అతడి ముఖము నిప్పు రవ్వలా ఎర్రగా ఉండేదని అందరూ అతడ్ని అబూ లహబ్ అని పిలిచేవారు. ఖుర్ఆన్ ఇక్కడ నరకాగ్నికి లహబ్ అనే పదం ఉపయోగించి ఆ మూర్ఖుడి పేరులోనూ నరకాగ్ని ఉందని చూపింది. ఇక్కడి నుండే ఈ సూరాకు లహబ్ అనే పేరు కూడా వచ్చింది.

وَّامۡرَاَتُهٗ ؕ حَمَّالَةَ الۡحَطَبِ ۚ﴿۴﴾

మరియు అతడి భార్య కూడా, కట్టెలు మోస్తూ

అబూ లహబ్ భార్య 'ఉమ్మే జమీల్' అని పిలవబడేది. ఆమె కూడా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి పట్ల విరోధములో తమ భర్తతో భాగస్వామ్యము పంచుకునేది. కొన్ని ఉల్లేఖనాల ప్రకారం ఆమె రాత్రి వేళ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు నడిచే దారిలో ముళ్ళతో కూడిన కట్టెలు తెచ్చి పెట్టేది మరియు వారిని రకరకాలుగా వేదించేది.

فِىۡ جِيۡدِهَا حَبۡلٌ مِّنۡ مَّسَدٍ ۚ﴿۵﴾

తమ మెడలో బాగా పేనిన ఖర్జూరపు నార త్రాడు వేసుకొని

కొందరు విశ్లేషణకర్తల ప్రకారం ఆవిడ సంపన్నులైన కుటుంబానికి చెందినప్పటికీ పిసినారితనం వల్ల పొయ్యిలోకి కట్టెలు స్వయంగా మోసుకొచ్చేది. మరికొందరి ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు నడిచే దారిలో ఆమె తెచ్చి వేసే ముళ్ళ కట్టెల వైపు ఇక్కడ సైగ చేయబడింది. వీరిద్దరి అభిప్రాయం ప్రకారము 'కట్టెలు మోయడం' ఇది ఆమె ఇహలోకపు చర్యకు సంబంధించినది. మరికొందరు విశ్లేషణకర్తల ప్రకారం ఇక్కడ ఆమె నరకములో ప్రవేశించే స్థితిని గురించి ప్రస్తావించబడింది. అంటే ఆమె కట్టెలు మోసుకుంటూ నరకములోకి ప్రవేశించునని అర్థం. దివ్య ఖుర్ఆన్ వచనములో ఈ రెండు అర్థాలకు కూడా ఆస్కారము ఉంది.

మొదటి తఫ్సీర్ ప్రకారం ఆమె కట్టెలు మోసుకొచ్చేటప్పుడు బాగా పేనిన ఖర్జూరపు నారతో చేసిన త్రాడుతో కట్టెలు కట్టి దాన్ని తమ మెడలో వేసుకునేది. మరియు రెండవ తఫ్సీర్ ప్రకారం నరకములో దాఖలు అయ్యేటప్పుడు దాని మెడలో బాగా పేనిన ఖర్జూరపు నారతో చేసిన త్రాడు లాంటి తౌక్ ఉంటుంది. వల్లాహు సుబ్హానహూ ఆలము.

సాన్నిహిత్యానికి ఆధారం ప్రేమ

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె మస్ఊద్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: ఒక వ్యక్తి దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరై "ఓ ప్రవక్తా ! ఒక వ్యక్తికి ఒక సమూహము పట్ల ప్రేమ ఉంది కాని అతను వారితో కలవలేకపోయాడు. ఇలాంటి వాడి గురించి తమ అభిప్రాయము ఏమిటి?" అని ప్రశ్నించాడు. అప్పుడు వారు "ఎవరి పట్ల ప్రేమ కలిగిఉంటారో వారు వారితోనే ఉంటారు. (లేక వారితోనే చేర్చబడతారు)" అని సెలవిచ్చారు.

(బుఖారీ; ముస్లిం)

సందర్భవివరణ: అంటే ఒక వ్యక్తి, ఒక దైవ భక్తుడు, లేక సంఘ సంస్కర్త, లేక దైవభక్తి, దైవభీతి కలిగిన ఓ సమూహము పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉంటాడు. కాని ఆచరణ, ప్రవర్తన, హోదాల్లో వారిని ఏమాత్రం అందుకోలేడు. ఈ విషయాల్లో స్థాయి బేధం వల్ల వారికంటే వెనుకబడిపోతాడు. కనుక ఇలాంటి మనిషి పరిణామం ఏమవుతుంది? అన్న విషయం వృచ్ఛకుడు తెలుసుకోదలచుకున్నాడు.

దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు, "ఆ మనిషి ఆచరణలో వెనుకబడి ఉన్నప్పటికీ, దైవం కోసం, దైవ ధర్మం కోసం అతనికి ఆ దైవ దాసులపట్ల, ఆ మానవ సమూహాల పట్ల ప్రేమ ఉండేది కాబట్టి, అతడ్ని వారితోనే కలిపి ఉంచడం జరుగుతుంది" అని సెలవిచ్చారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సామిత్ రజియల్లాహు అన్హు, హజ్రత్ అబూజర్ గిఫారీ రజియల్లాహు అన్హు గార్ల ఉల్లేఖనం ఇలా ఉంది: హజ్రత్ అబూజర్ రజియల్లాహు అన్హు గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో, "దైవ ప్రవక్తా ! ఒక మనిషికి, దైవానికి ప్రీతిపాత్రులైన దాసుల పట్ల ప్రేమాభిమానాలైతే ఉన్నాయి. కాని వారిలాంటి పనులు చేయలేడు. (పాపం ఆ అభ్యాగ్యుడి గతి ఏమవుతుంది?) అని ప్రశ్నించారు.

అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ "అబూజర్ ! నీకు ఎవరి పట్ల ప్రేమ ఉంటుందో నువ్వు వారి వెంటే ఉంటావు" అని సెలవిచ్చారు. "అయ్యా ! నాకు అల్లాహ్, ఆయన ప్రవక్త పట్ల ప్రేమ ఉంది" అని అన్నారు అబూజర్ రజియల్లాహు అన్హు. "నువ్వు ఎవరిని ప్రేమిస్తున్నావో వారితోనే, వారి వెంటనే నువ్వు ఉంటావు" అని సెలవిచ్చారు.

(అబూదావూద్)

హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం, ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సన్నిధిలో హాజరై, "అయ్యా ! ప్రళయదినం ఎప్పుడొస్తుంది?" అని అడిగాడు. దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్, "అదెలాగూ వచ్చేదే గాని, దానికోసం నువ్వు ఏమి

ఏర్పాట్లు చేసిపెట్టుకున్నావు?" అని ప్రశ్నించారు. దానికా ఆ వ్యక్తి, "నేను దానికోసం ప్రత్యేకమైన ఏర్పాట్లేమీ చేసుకోలేదు కాని, (తమతో చెప్పుకునేంతటి, వాటిని నమ్ముకునేంతటి ఏర్పాట్లు కావు కాని, దైవానుగ్రహభాగ్యం వల్ల) అల్లాహ్ పట్ల, ఆయన ప్రవక్త పట్ల ప్రేమ మాత్రం ఉంది" అన్నాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "నీకు ఎవరిపట్ల ప్రేమ ఉందో నువ్వు వారితోనే ఉంటావు, నీకు వారితోనే ఉండే భాగ్యం ప్రాప్తిస్తుంది" అని సెలవిచ్చారు.

ఉల్లేఖనకర్త హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు ఈ హదీసును ఉల్లేఖించిన తరువాత ఇలా అంటున్నారు: ముస్లింలు (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అనుచరులు) ఇస్లాంలో ప్రవేశించిన తరువాత, వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ శుభవార్తకంటే మరే విషయమూ వారిని ఇంతగా సంతోషపర్చలేదు.

(బుఖారీ; ముస్లిం)

సంక్షిప్తంగా: ఇదే హదీసు యొక్క మరో ఉల్లేఖనంలో, హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారి చివరి మాటలు ఇలా ఉన్నాయి: అల్‌హందులిల్లాహ్, నేను దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని, అబూబకర్, ఉమర్ గార్లను ప్రేమిస్తున్నాను. నా ఈ ప్రేమాభిమానాల కారణంగా నా ఆచరణలు వారి స్థాయిని అందుకోనప్పటికీ, నాకు వారి సహచర్య భాగ్యం ప్రాప్తిస్తుందని ఆశిస్తున్నాను.

పాఠకులు ఈ హదీసు గురించి ప్రత్యేకించి రెండు విషయాలను అర్థం చేసుకోవాలి.

1. ప్రేమ కారణంగా సాహచర్యం అంటే?

తోడు, సహచర్యం ప్రాప్తం కావడం అంటే, అభిమాని, అభిమానించేవాడు, ఈ ఇద్దరి స్థాయి ఒకటే అవుతుందని, ఇద్దరి విషయంలో ఒకేలా వ్యవహరించబడుతుందని అర్థం ఏమాత్రం కాదు. ఈ సహచర్య భాగ్యం వారి వారి స్థాయి, స్థితిగతులనుబట్టి, ఇహలోకంలో యజమాని–సేవకుడు, గురువు–శిష్యుల మధ్య సహచర్యం లాంటిది. ఇది అక్కడ కూడా అలాగే ఉంటుంది. నిస్సందేహంగా ఇది గొప్ప అదృష్టం, అనుగ్రహమే అనాలి.

2. ప్రేమకు విధేయతే తొలిపరీక్ష:

ప్రేమాభిమానాలకు విధేయతే కొలబద్ద. విధేయత లేని ప్రేమ నిరర్థకం. ఒక మనిషికి అల్లాహ్ పట్ల, ఆయన ప్రవక్త పట్ల ప్రేమ ఉండి, అతని జీవితం దుర్మార్గం, దుష్కార్యాలమయమై పోవడం అసంభవం. ఎవరైనా, స్వేచ్ఛగా, నిశ్చింతగా అల్లాహ్, ఆయన ప్రవక్త ఆదేశాలను ఉల్లంఘిస్తూ, మాకు అల్లాహ్ పట్ల, వారి ప్రవక్త పట్ల ప్రేమ ఉంది అని గనక చెప్పుకుంటే వారు వచ్చి అబద్ధాలకోరులని తెలుసుకోవాలి. అలాంటివారు నిజంగానే తాము అల్లాహ్, ఆయన ప్రవక్త ప్రేమికులం, అభిమానులం అని భావిస్తునట్లయితే వారు పెద్ద భ్రమలో పడి ఉన్నారని తెలుసుకోవాల్సి ఉంటుంది. హజ్రత్ రాబియా గారు ఇలాంటి అసత్య ప్రేమవాదులను, భ్రమకులోనై ఉన్నవారిని ఉద్దేశించి చెప్పిన మాట పచ్చి వాస్తవం.

"ఓ అసత్య ప్రేమవాదీ ! నువ్వు దైవాదేశాలను ఉల్లంఘిస్తూ, ఆయనకు అవిధేయతను చూపుతూ, నాకు అల్లాహ్ పట్ల ప్రేమ ఉందని వాదిస్తున్నావా? బుద్ధీ జ్ఞానాలు కలవాళ్ళకు నీ ఈ వాదన ఎంత విచిత్రంగా కనబడుతుంది? బుద్ధీజ్ఞానాల పరంగా ఇది పూర్తిగా అసమంజసం. నీకు నిజంగా అల్లాహ్ పట్ల ప్రేమ ఉందన్న నీ వాదనలో నిజముంటే, నీవు తప్పకుండా దైవానికి విధేయత చూపేవాడివి.

ఎందుకంటే, ప్రతి అభిమాని తాను అభిమానించే వారి మాటను తప్పకుండా వింటాడు".

మొత్తానికి దైవ ప్రవక్త వారి పట్ల ప్రేమకు కూడా ఆయన విధేయత తప్పనిసరి. నిజం చెప్పాలంటే సంపూర్ణ విధేయత ప్రేమ ద్వారానే సాధ్యం.

అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులైనవారికి, ప్రవక్తలు, సత్యసంధులు షహీదులు (అమరులు) పుణ్యపురుషుల తోడు, సహచర్యం లభిస్తుందన్న శుభవార్త పవిత్ర ఖుర్‌ఆన్ లోనూ ఉంది.

ఎవరైతే అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతారో వారు అల్లాహ్ అనుగ్రహానికి పాత్రులైన ప్రవక్తలు, సిద్దీఖులు, షహీదులు, సజ్జనుల వెంట ఉంటారు. (సూరే నిసా: 69,70)

ఈ ఖుర్‌ఆన్ వాక్యం, పై హదీసులోని విషయంలో కేవలం శీర్షికలో ఉండేటటువంటి వ్యత్యాసం లాంటిదే. హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్‌హా ఉల్లేఖించిన ఈ క్రింది హదీసు సారాంశంలో ఈ విషయం మరింత స్పష్టంగా తేటతెల్లమవుతోంది. దీన్ని హాఫిజ్ ఇబ్నె కసీర్ (ర.అ) సూరే నిసా అవతరణ సందర్భాన్ని వివరిస్తూ తన వ్యాఖ్యానంలో ఇబ్నె మార్దూయా, తబ్రానీలను ఉటంకిస్తూ రాశారు. దాని శారాంశం ఇది:

ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరై ఇలా అన్నాడు: "దైవ ప్రవక్తా ! నాకు నా భార్యాపిల్లలు నా ప్రాణంకంటే కూడా దైవప్రవక్త అంటేనే ప్రేమ అధికం. చివరికి నా పరిస్థితి ఎలా తయారైందంటే, నేను ఇంటి వద్ద ఉన్నా నాకు ప్రవక్తే గుర్తుకొస్తున్నారు. వెంటనే తమ సన్నిధిన హాజరై కంటినిండా చూసుకోనంతవరకు స్థిమితమే ఉండదు. నా మరణం, ప్రవక్త నిర్యాణం గురించి ఆలోచన వచ్చినప్పుడు, నిర్యాణం తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ స్వర్గంలో దైవప్రవక్తలు ఉండే అత్యున్నత స్థానంలో ఉంటారు; ఒకవేళ నేను అల్లాహ్ అనుగ్రహం వల్ల స్వర్గంలోకి ప్రవేశించినప్పటికీ అంత అత్యున్నత స్థానం వరకు నాకు ప్రవేశం ఉండదు కదా ! ఈ విధంగా చివరికి నాకు ప్రవక్త దర్శనం లేక నిరాశే మిగులుతుంది కదా ! అన్న ఆలోచన నన్ను కలవరపెడుతోంది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఆయన చెప్పినదంతా విన్నారు. కాని ఎలాంటి సమాధానమూ చెప్పలేదు. చివరికి సూరే నిసాలోని ఈ ఆయతులు అవతరించాయి.

ఎవరైతే అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతారో వారు అల్లాహ్ అనుగ్రహానికి పాత్రులైన ప్రవక్తలు, సిద్దీఖులు, షహీదులు, సజ్జనుల వెంట ఉంటారు. (సూరే నిసా: 69,70)

అంటే మీకు నిజమైన ప్రేమ గనక ఉంటే, మీరు అల్లాహ్‌కు, ప్రవక్తకు తప్పకుండా విధేయులై ఉంటారు. స్వర్గంలో దైవానికి అత్యంత సన్నిహితులైన దాసుల సహచర్య భాగ్యం మీకూ లభిస్తుంది అనే ఈ ఖుర్‌ఆన్ వాక్యం ప్రవక్త ప్రేమికులకు, ఇతర అభిమానులకు శుభవార్తను అందజేస్తోంది.

ఇక్కడ ఈ వివరణ దేనికంటే, ప్రేమ విషయంలో చాలామంది రకరకాల అనుమానాలకు సందేహాలకు లోనై ఉన్నారు. ధార్మిక అవగాహన కొరవడడం మూలాన, అంతగా ఆలోచించి అర్థం చేసుకునే శక్తి లేకపోవడం వల్ల 'విధేయత', 'ప్రేమ'లకు సంబంధించిన మౌలిక సూత్రాలను దృష్టిలో ఉంచుకోవడం లేదు. అందుకని ఇక్కడ ఈ కొద్దిపాటి వివరణ అవసరమని భావించాము.

ద్వైపాక్షిక శాంతి ఒప్పందం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ పనులు చేస్తూనే మరొక ముఖ్యమైన పని పైన దృష్టిసారించారు. మదీనా లోని ఇరుగు పొరుగు వారితో శాంతి పెంపొందించటానికి మరియు కలసిమెలసి ఒక్కటై ఉండేలా, వారితో ఒక శాంతి ఒప్పందం రూపొందించటంలో తలమునకలైనారు. ఆ ఒప్పందములో ముఖ్యంగా మానవత్వం, సమాజసేవ, మంచిచెడులు, ఒకరికొకరు సహాయపడుతూ కలసిమెలసి వుండటం వంటి అంశాలు వుండేలా చూడసాగారు.

మదీనా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పే దిశగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారే స్వయంగా అందరి వద్దకు వెళ్ళి ఒప్పందం గురించి వివరించేవారు.

మదీనాలో ఉన్న అన్ని కులాలు, మతాలు మరియు తెగల వారితో ఈ ఒప్పందం పైన సంతకాలు చేయించారు. ఈ ప్రయత్నాలు, ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు హిజ్రత్ చేసిన రెండున్నర సంవత్సరాలవరకు కొనసాగాయి.[1]

అన్నదమ్ముల బంధం:

ఇవన్నీ ఒక ఎత్తు అయితే, ముహాజిరీన్ (వలస వచ్చిన వారు) యొక్క సమస్యలకు ఒక దారిచూపించాల్సిన అవసరం మరొక ఎత్తయ్యింది. ముహాజిరీన్ రజియల్లాహు అన్హుమ్ తమ తమ బంధువులను, ఆస్తిపాస్తులను, పుట్టిన ఊరిని వదిలి తమతో ఉన్నటువంటి ఇస్లామును బ్రతికించుకోవడానికి మదీనాకు వలసవచ్చేవారు. వీరందరికి ఒక కొత్త జీవితాన్ని ప్రసాదించి వారిని స్థిరపరచడం చాలా క్లిష్టమైన, కష్టమైన మరియు చాలా నాజూకు అయిన వ్యవహారం. అలాగని వీరందరినీ శరణార్థ శిబిరాలలో ఉంచటం సరిఅయిన పని కాదు. మిగతా పనులను ఒక వైపు చేస్తూనే, మరొక పక్క వీరి ఈ సున్నితమైన సమస్యను చరిత్రలో ఇంతకు ముందెవ్వరూ పరిష్కారం చూపని విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు పరిపూర్ణంగా పరిష్కరించారు.

ముహాజిరీన్ మరియు అన్సార్ల మధ్య అన్నదమ్ముల సంబంధాన్ని నెలకొల్పారు. ఒకొక్క ముహాజిర్‌ను ఒకొక్క అన్సార్ తో అన్నదమ్ముల బంధంతో కలిపారు. అన్సార్ మదీనా వలస వచ్చిన వారిని తమ సొంత అన్నదమ్ములుగా, కాదు కాదు అంతకంటే ఎక్కువగా చూసుకో సాగారు.

కానీ, ముహాజిర్‌లు కూడా తమ సహోదరులైన అన్సార్ పై ఎటువంటి భారం మోపకుండా తమతమ కాళ్ళపై నిలబడసాగారు. తమవి, అని అనుకున్న అన్నిటినీ వదిలి వచ్చిన ముహాజిర్‌లకు

అల్లాహ్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వల్ల వారికి ఒక మంచి సహోదరుణ్ణి, బంధువుల్ని ఇచ్చాడు. ముహాజిర్‌లు తాము పరదేశీయులము అని మరచి ప్రశాంతంగా మరియు సుఖంగా జీవితం గడపసాగారు.

ఒప్పందాన్ని అతిక్రమించారు:

మక్కా లోని విగ్రహారాధకులు ప్రపంచంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులను, మంచిని అతి ముఖ్యంగా ఇస్లాం స్వీకరించినవారు ప్రశాంతంగా జీవితాన్ని గడపడాన్ని ఓర్వలేక పోయేవారు. వారు తమకంటే ఎక్కువగా ఈ విషయంపై ఆలోచించేవారు. ఒక వైపు మదీనా లోని ఔస్ మరియు ఖజ్‌రజ్ లో వెన్నుపోటు స్వభావము కలవారిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చేసిన ద్వైపాక్షిక ఒప్పందానికి భంగం కలిగించే విషయమై కవ్వించసాగారు. అంతే కాకుండా అలా చేయని యడల కష్టనష్టాలు కలిగిస్తామని బెదిరించసాగారు.

మరో వైపు యూదులతో కూడా స్నేహం చేయసాగారు. (ఎవరైతే ఆఖరి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తమ వంశంలో జన్మించలేదని ఇస్లాం స్వీకరించినవారి పక్కలో బల్లమై ఉండసాగారో.)

ఇలాంటి కుతంత్రాలకు పాలుపడి ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో అశాంతిని ప్రేరేపించ సాగారు. మరియు మధ్య మధ్యలో మదీనా మీద దండెత్తసాగారు.

(ఈ అతిక్రమణ తరువాత అల్లాహ్ తఆలా మొట్ట మొదటి సారిగా శాంతి భద్రతలను భంగపరుస్తూ ఈ మూర్ఖులు చేస్తున్న కార్యకలాపాలకు ప్రతిఘటనగా వారితో పోరాడేందుకు ముస్లింలకు అనుమతించారు. శాంతి భద్రతలను భంగపరచే చీడపురుగుల ఆగడాలను అంతమందించి, వారికి గుణపాఠము నేర్పి వారి నుండి వారి దుష్కార్యాల నుండి సమాజాన్ని రక్షిస్తూ సమాజములో కరువైన శాంతిని తిరిగి స్థాపించేందుకు పాటుపడడం, అవసరమైతే ఆ ముష్కరులతో కయ్యానికి దిగడం ఇది ఇస్లామీయ జిహాద్ లోని ఓ భాగము. దీనికీ ఉగ్రవాదానికి ముడి పెడుతూ ఇవాళ దుర్మార్గులు ఇస్లాం మరియు ముస్లింలను అపకీర్తిపాలు చేయడానికి, ఆపై ముస్లిం దేశాలలో ఉగ్రవాదులు తయారవుతున్నారని ప్రపంచాన్ని నమ్మించి, సొంత సైన్యం కూడా లేని ఆ దేశాలపై దాడులు జరిపి వారికి అవసరమైన ఖనిజాలు, గనులు స్వాధీనము చేసుకొని ప్రపంచాన్ని ఏలాలనే వారి స్వప్నాన్ని, వారి మనోకాంక్షని నెరవేర్చాలని చుస్తున్నారు. వారు తమ లక్ష్యసాధనకై చేసిన ఈ ప్రయత్నములో కొంత వరకు సాఫలమయ్యారనే చెప్పుకోవాలి. ఎందుకంటే వారు మీడియా ద్వారా ప్రపంచ వ్యాప్తంగా చేసిన దుష్ప్రచారము వల్ల ఇవాళ ముస్లిమేతరులే కాదు ఇస్లాం పరిజ్ఞానము లేని కొందరు ముస్లింలు కూడా "ఉగ్రవాదానికి మారు పేరే జిహాద్" అన్న వారి ప్రచారాన్ని చూసి కొంత సందేహానికి గురయ్యారు. జిహాద్ పేరున ఇస్లాం నిజంగా ఉగ్రవాదాన్ని బోధిస్తుందా? అనే ఆలోచనలో పడిపోయారు. ప్రపంచాన్ని మోసం చేస్తూ వీరు తమ లక్ష్యాన్ని సమీపించక ముందే కళ్ళు తెరచి వీరి అసలు రూపాన్ని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు, ముందుగా ఇస్లాం మరియు ఉగ్రవాదానికి ఎటువంటి పొంతన లేదన్న విషయాన్ని ఆధారాలతో సహా తెలుకోవాలి. అందుకోసమే ఈ సీర్షికలో ఇస్లాం–ఉగ్రవాదం మరియు జిహాద్ అనే వ్యాసాన్ని వివరంగా వ్రాస్తున్నాము. అల్లాహ్ తఆలా ప్రపంచానికి ఈ మూర్ఖుల వూహాలను గ్రహించే భాగ్యాన్ని, వీరి నుండి రక్షణని ప్రసాదించుగాక.

శుచీ శుభ్రతల నియమాలు

శుచీ-శూభ్రతల నియమాలలో ముందుగా మల-మూత్ర విసర్జన విధానము, దానికి సంబంధించిన ఆదేశాలను వివరంగా చూశాము. ఇక వజూ మరియు గుసుల్ విధానము ఆరంభించక ముందు వజూ మరియు గుసుల్ కొరకు కావలసిన నీటికి సంబంధించిన నియమనిబంధనలను చూద్దాం.

1. పరిశుద్ధమైన, స్వచ్ఛమైన నీటితో వజూ మరియు గుసుల్ చేయాలి. పరిశుద్ధమైన నీరు అంటే కేవలం మంచి నీరు మాత్రమేనని భావించరాదు. అది నదుల నుండి, కాలువల నుండి వచ్చిన త్రాగునీరైనా, బావుల నుండి, సముద్రాల నుండి, వచ్చిన ఉప్పు నీరైనా, వర్షాల నుండి, కరిగిన మంచు గడ్డల నుండి లభించిన చప్పటి నీరైనా దేనితో నైనా వజూ మరియు గుసుల్ చేయవచ్చు. ఇవన్నీ పరిశుద్ధ జలాలే.

2. ఈ పరిశుద్ధ జలాలతో వజూ/గుసుల్ చేసుకోవచ్చు గాని వాటిలో ఏదానా పరిశుద్ధ/అపరిశుద్ధ మైన పదార్థాలు కలిస్తే వాటి ఆదేశాలు మారిపోతాయి. కొన్ని సందర్భాలలో వాటితో వజూ/గుసుల్ చేయడం నిషేధించబడుతోంది, మరి కొన్ని సందర్భాలలో వాటితో నిస్సంకోచముగా వజూ మరియు గుసుల్ చేసుకోవచ్చు.

3. మరి ఏ పదార్థాలు కలిస్తే నీరు కలుషితమై వజూ/గుసుల్‌కు పనికిరాకుండా పోతుందో, ఏ పదార్థాలు కలిస్తే నీరు కలుషితము కాదో తెలుసుకోవడం చాలా అవసరం.

4. ఆ పాదార్థాల వివరాలు తెలుస్కోక ముందు ఒక విషయం గుర్తుంచుకోవాలి. అదేమిటంటే నదులు, సముద్రాలు, డ్యామ్‌లు, రిజర్వాయర్లు ఇలాంటి పెద్ద పెద్ద జలాసయాలు అలాగే ప్రవహిస్తూ ఉండే నీటిలో పరిశుద్ధ/అపరిశుద్ధ పదార్థాలు ఏవి కలిసినా వాటిలోని నీరు అపరిశుద్ధము కావు. చిన్న చిన్న మడుగులు, కాలువలు, సరస్సులు, వాటర్ ట్యాంక్‌లు, చిన్న చిన్న బావులు, కుండలు, టొట్టెలు వీటి నీరు కలుషితమైపోతాయి.

5. కాబట్టి ఇక్కడి నుండి చెప్పబోయే విషయాలన్నీ చిన్ని చిన్ని నీటి మట్టాలకు సంబంధించినవే. పెద్ద పెద్ద జలాసయాలలో ఏ పదార్థాలు కలిసినా ఎటువంటి నష్టము ఉండదు.

6. మనిషి లేదా శాకాహార పశువులు (మేక, ఆవు మొదలైనవి), శాకాహార పక్షులు (చిలుకా, కోకిల మొదలైనవి) వీటి ఎంగిలి అపరిశుద్ధము కాదు. మనిషి (వారు ముస్లింలైన/ముస్లిమేతరులైనా) త్రాగి మిగిల్చిన నీటితో, శాకాహార పశువులు, పక్షులు ఇవి ఎంగిలి చేసిన నీటితో నిస్సంకోచముగా వజూ/గుసుల్ చేసుకోవచ్చు.

7. కాని మనిషి మందు (బ్రాందీ, సారాయి) తాగి వెంటనే నీళ్ళు త్రాగినట్లయితే ఆ నీరు అపరిశు

ద్ధమైపోతాయి. వాటితో వజూ/గుసుల్ చేయలేరు.

8. పూర్తిగా శాకాహారులు కాని పెంపుడు జెంతువులు, పక్షులు (పిల్లి, కోడి మొదలైనవి) ఎందులోనైనా నోరు పెట్టి నీళ్ళు త్రాగితే ఆ నీళ్ళ అపరిశుభ్రము కావు గానీ, వాటితో వజూ లేదా గుసుల్ చేయడం కాస్త అయిష్టకరం. అవి తప్ప ఇంకే నీళ్ళూ లేకపోతే వాటితో వజూ లేదా గుసుల్ చేసుకోవచ్చు కాని, వేరే నీళ్ళు ఉండగా వాటిని వజూ లేదా గుసుల్ చేసేందుకు వాడినట్లయితే వజూ/గుసుల్ అయితే అయిపోతుంది, కాని అలా చేయడం కాస్త అయిష్టకరం. అందుకే వాటిని ఇతర అవసరాలకు వాడుకొని వజూ/గుసుల్‌కు మాత్రం వేరే నీళ్ళు వాడుకోవడం మంచిది.

9. పెంపుడు పిల్లి ఎలుకను పట్టి తిన్న వెంటనే నీటిలో నోరు పెడితే అవి అపరిశుద్ధమైపోతాయి. వాటితో ఇక వజూ/గుసుల్ చేయలేరు.

10. గుర్తుంచుకోండి ! కుక్కను ఇంట్లో పెంచుకున్నంత మాత్రాన అది పెంపుడు జెంతువు కాదు. అది నోరు వేసిన నీటికి, పై ఆదేశము వర్తించదు.

11. కుక్క, పంది అలాగే మాంసాహార జెంతువులు, పక్షలు (పులి, గ్రద్ద మొదలైనవి) నోరు వేసిన నీరు పూర్తిగా అపరిశుద్ధమైపోతాయి. వాటిని ఏ రకంగానూ వాడలేము.

12. శాకాహారులే అయినప్పటికీ గాడిద, ఖచ్చర్ లాంటి కొన్ని జంతువుల మాంసము ఇస్లాంలో నిషేధించబడింది. అటువంటి జంతువులు నీటిలో నోరు పెడితే వాటితో వజూ/గుసుల్ చేయవచ్చా? లేదా? అనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఒక కోణములో చూస్తే వజూ/గుసుల్ చేసుకోవచ్చు అని అర్థమౌతుంది. కాని మరో కోణము నుండి చూస్తే చేయరాదు అనే అనవలసి వస్తుంది. కాబట్టి ధార్మిక విద్వాంసులు ఇలాంటి జంతువులు త్రాగిన నీటిని వజూ/గుసుల్ కొరకు వాడకపోవడమే మంచిదని భావించారు. కాని ఇది వజూ/గుసుల్ కొరకు వేరు నీళ్ళు ఉన్న సందర్భములో మాత్రమే. వేరే నీళ్ళేవీ లేని సందర్భములో వాటితో వజూ/గుసుల్ చేసుకొని జాగ్రత్త కోసం తయమ్ముమ్ కూడా చేసుకోవాలని ఆదేశించారు.

13. అపరిశుద్ధ పదార్థాలు (మలము, మూత్రము, రక్తము, వీర్యము మొదలైనవి) చలనములేని నీటిలో (అంటే ప్రవహించకుండా ఒకే చోట నిలిచి ఉన్న నీటిలో. ఉదా: ట్యాంక్, బకెట్, చిన్న బావి, చిన్న చెరువు మొదలైన వాటిలో) పడిపోతే అది ఆ నిటినంతటినీ అపరిశుభ్రము చేసేస్తోంది. ఇక ఆ నీటితో వజూ/గుసుల్ చేయలేరు.

14. ఆ అపరిశుద్ధ పదార్థాల వల్ల నీటి యొక్క వాసన, రంగు, లేదా రుచిలో ఎటువంటి మార్పు రాలేదు కదా అని వాటిని పరిశుభ్రమైనవిగా భావించరాదు. చిన్న నీటి మట్టాలలో కేవలం అపరిశుద్ధ పదార్థాలు పడితే చాలు, నీటిలో ఏ మార్పూ రాకపోయినా అవి అపరిశుద్ధమైపోతాయి.

15. గుర్తుంచుకోండి ! నీటి మట్టాలలో చిన్నవి–పెద్దవి ఎలా తెలుస్తాయి అంటే ధార్మిక విద్వాంసులు ఎన్నో కొలమానాలు తెలియజేశారు. అందులో చాలా సులువైనది ఏమిటంటే 10x10 అడుగులు లేదా అంతకంటే ఎక్కువ పరిమాణములో ఉన్న ట్యాంక్లు, హౌజ్‌లు, స్విమ్మింగ్ పూల్లు ఇవన్నీ పెద్దవి. వీటిలో కేవలం అపరిశుద్ధ పదార్థాలు పడితే నీరు అపరిశుభ్రము కావు. 10x10 అడుగుల కంటే చిన్నవిగా ఉన్నవన్నీ చిన్ని నీటి మట్టాలుగా పరిగణించబడతాయి. వాటిలో అపరిశుభ్ర పదార్థాలు పడిన వెంటనే నీరు అపరిశుభ్రమైపోతాయి.

16. ఇది నిలిచి ఉన్న నీటికి సంబంధించిన నియమము. ఒకవేళ ఈ అపరిశుద్ధ పదార్థములు చలనము ఉన్న నీటిలో (అంటే ప్రవహిస్తున్న నీటిలో, ఉదా: ప్రవాహము ఉన్న చిన్న నీటి గుంట వగేరాలో) పడితే ఆ నీటి రంగు, వాసన లేదా రుచిలో మార్పు రానంతవరకు అవి పరిశుభ్రమైనవిగానే పరిగణించబడతాయి. ఒకవేళ వాటిలో మార్పు వస్తే ఇక అవి అపరిశుభ్రమైనవిగా నిర్ధారించడం జరుగుతుంది. ఇక వాటిని వజూ/గుసుల్ అలాగే ఇతర అవసరాలకు ఉపయోగించరాదు.

17. పరిశుద్ధ పదార్థములు నీటిలో కలిసిపోతే వాటివల్ల నీరు అపరిశుభ్రము కాదు. కాని కొన్ని సందర్భాలలో వాటి వల్ల కూడా నిరు వజూ/గుసుల్‌కు పనిరాకుండా పోతుంది. (అంటే ఎక్కువ మోతాదులో కలవడం వల్ల)

18. నీటిలో పరిశుద్ధమైన ఘనపదార్థము (ఉదా: పసుపు, కుంకుమ, ఆకులు, పూలు, మట్టి మొదలైనవి) పడితే దాని వల్ల నీటి రంగు, వాసన, రుచి పూర్తిగా మారిపోయినా ఎటువంటి నష్టము లేదు. దానితో వజూ/గుసుల్ చేసుకోవచ్చు. కాని ఎక్కువ మోతాదులో పడడం వల్ల నీటిలో పల్చదనము పోయి అందులో చిక్కదనము వచ్చేస్తే ఇక అది వజూ/గుసుల్‌కు పనికిరాదు.

19. అలాగే ఘనపదార్థానికి బదులు ఏదైన ద్రవ పదార్థము (పాలు, నూనె మొదలైనవి) నీటిలో కలిసిపోతే తక్కువ మోతాదులో ఉన్నంత వరకు ఆ నీటితో వజూ/గుసుల్ చేసుకోవచ్చు. కాని అవి ఎక్కువ మోతాదులో ఉంటే ఆ నీళ్ళు వజూ/గుసుల్‌కు పనికిరావు.

20. ఎక్కువ మోతాదులో కలసిందనేందుకు కొలమానము ఏమిటంటే ఆ ద్రవ పదార్థానికి రంగు, రుచి, సువాసన ఇవి మూడూ ఉన్నాయని అనుకుందాము. ఒక వేళ ఈ ద్రవ పదార్థము వల్ల నీరు తన సహజమైన రంగు, రుచి మరియు వాసనలో నుండి ఏవానా రెండిటిని కోలిపోతే అప్పుడా ఆ ద్రవ పదార్థము ఎక్కువ మోతాదులో ఉందని నిర్ధారించుకోవాలి. (ఉదా: గుసుల్/వజూ చేయాడానికి పెట్టుకున్న నీళ్ళలో బట్టలకు పెట్టే నీలిరంగు/బులుగు పడిపోతే ఆ నీళ్ళతో వజూ/గుసుల్ చేసుకోవచ్చా? లేదా? అని తెలుసుకోవాలంటే ఆ నీటి రంగు, రుచి లేదా వాసనలో ఏవైనా రెండు పూర్తిగా మారిపోయాయా? లేదా? అని చూసుకోండి. నీటి రంగు, వాసన మారిపోయాయి అని అనిపిస్తే ఇక ఆ నీరు వజూ/గుసుల్‌కు పనికిరావు. ఒక వేళ నీళ్ళలో మార్పు ఏమీ రాకపోతే లేదా కేవలం రంగులో లేదా వాసనలో లేదా రుచిలో మార్పు వస్తే ఆ నీళ్ళతో వజూ/గుసుల్ చేసుకోవచ్చని నిర్ధారించుకోవాలి.

21. కొన్ని ద్రవ పదార్థాలకు కేవలం రెండు సహజ లక్షణాలే ఉంటాయి. (ఉదా: పాలు. ఇందులో రంగు, రుచి ఉంటాయి కాని వాసన ఉండదు.) అలాంటి పదార్థాలు నీటిలో కలిస్తే నీటిలో దాని రంగు లేదా రుచి ఏదైనా ఒక్కటి వచ్చేస్తే ఇక ఆ నీరు ఇతర అవసరాలకు వాడుకోవాలి. వజూ/గుసుల్ చేయడానికి అది పనికిరాదు.

22. కొన్ని సార్లు నీళ్ళలో ఇతర ద్రవ పదార్థాలు కాకుండా నీళ్ళే కలిసిపోతాయి. కాని వాటిలో ఒకటి పరిశుద్ధమైన నీరైతే మరొకటి "ముస్తామల్" అంటే ఇంతక ముందే వజూ చేయడానికి ఉపయోగించిన నీరు. అటువంటి సందర్భాలలో నీటిలో రంగు, రుచి మరియు వాసన పరంగా ఏవిధమైన మార్పూ రాదు. అలాంటప్పుడు అంచనా ప్రకారము ఏది ఎక్కువ మోతాదులో ఉందో తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ఒక మగ్గు శుభ్రమైన నీటిలో అర

మగ్గ "ముస్తామల్" (వాడిన నీళ్ళు) కలిసినట్లయితే శుభ్రమైన నీళ్ళు ఎక్కువగా ఉండడం వల్ల దానితో వజూ చేసుకోవచ్చు. ఒకవేళ దీనికి భిన్నమైన పరిస్థితి ఏర్పడితే శుభ్రమైన నీటి కంటే వాడిన నీళ్ళు ఎక్కువగా ఉండడం వల్ల ఆ నీళ్ళతో వజూ/గుసుల్ చేయరాదు.

మరిన్ని నియమనిబంధనలు ఇన్‌షాల్లాహ్ వచ్చే శీర్షికలో చూద్దాం.

సంవత్సరపు చందా మా బ్యాంక్ అకౌంట్ లో డిపాజిట్ చేసేవారు క్రింద ఇవ్వబడిన IFSC Code ను తప్పక ఎంటర్ చేయగలరు. లేనిచో డిపాజిట్ చేసేవారి వివరాలు మాకు తెలియవు. అలాగే డిపాజిట్ చేసిన తరువాత మాకు ఫోన్ చేసి తెలుపగలరు.

IFSC Code: ANDB0000352

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 80 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుం టున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయీ చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

– పైగామ్ ఎ హిదాయత్ టీమ్





paighamehidayath.tk

పాఠకుల కోరిక పై 2013 నుండి 2015 వరకు ప్రచురితమైన పైగామే హిదాయత్ సంచికలన్నిటినీ మా వెబ్‌సైట్ పై అప్లోడ్ చేయబడ్డాయి.

ఇస్లాం, ఉగ్రవాదము మరియు జిహాద్

"జిహాద్ మరియు ఉగ్రవాదం" ఈ అంశం ప్రస్తుత అంతర్జాతీయ యూధ మీడియా, దాని అడుగు జాడల్లో నడిచే కొన్ని ఫాసిస్తు శక్తులకు మరియు కొన్ని పౌరాణిక, సంస్కృతిక ధ్వజ-వాహకులకు ఇంకా చెప్పాలంటే పాచ్ఛాతులు విసిరే ఎంగిలికి ఎగబడే మీడియాకు అత్యంత ఆశక్తి కరమైనదిగా మారిపోయింది. దీనిపై ఎన్నో అపోహలు, అనుమానాలు చోటుచేసుకొని ఉన్నాయి. కొందరు ప్రశ్నిస్తారు ఇస్లాం శాంతిని బోధించే ధర్మమైతే మరి ఈ జిహాద్ ఏమిటి? మరికొందరు "ఇస్లాం శాంతియూత ధర్మమే కానీ ప్రస్తుతం జిహాద్ అన్నదే లేదు అని అంటున్నారు. అంతే కాదు ఇస్లాం శాంతియూత ధర్మమే కాని ఇస్లాంలో ఉన్నటువంటి జిహాద్ అనే అంశం వల్ల ప్రస్తుతం సమాజంలో అశాంతి, అలజడులు కలుగుతున్నాయని దుష్ప్రచారం చేసే మేధావులు కూడా మన సమాజంలో ఉన్నారు. కాబట్టి ఈ అంశం యొక్క వాస్తవికతను తెలియజేయడానికి ఈ వ్యాసాన్ని మూడు భాగాలుగా విభజించు కుందాం. 1. వాస్తవానికి ఇస్లాం ఉగ్రవాదాన్ని బోధిస్తుందా? 2. ఉగ్రవాదం అంటే ఏంటి? ఆది ఎప్పుడు మొదలైంది? 3. జిహాద్ అంటే ఏంటి? దాని ఆశయాలు, నియమ నిబంధనలు ఏంటి? ఉగ్రవాదానికి జిహాద్‌కి పొంతన ఉందా? లేదా?

మొదటి రెండు భాగాలను ఈ శీర్షికలో చూద్దాం. చివరి భాగాన్ని వచ్చే శీర్షికలో వివరంగా చదువుదాం.

ఇస్లాం ఉగ్రవాదాన్ని బోధిస్తుందా?

ఇస్లాం అనే పదం సలాం మరియు సిల్మ్ రెండు మూలపదాల నుండి ఏర్పడింది. సలాం అంటే శాంతి, సిల్మ్ అంటే సమర్పణ. మనల్ని మనం సృష్టికర్త అయిన అల్లాహ్‌కు సమర్పించుకోవడం ద్వారా ఇహపరలోకాలలో శాంతిని పొందడమే "ఇస్లాం". ఈ విధానాన్ని పాటించేవారినే అరబీలో ముస్లిం అని అంటారు. ముస్లిం అంటే దైవ విధేయుడు. (ఒబిడియంట్ టూ గాడ్). మరి ఈ ఇస్లాం అశాంతిని ప్రోత్సహిస్తుందా అంటే మీరే చూడండి ఇస్లాం ధర్మంలో ప్రవక్త ముహమ్మద్ సల్లాల్లాహు అలైహి వసల్లమ్ గారు ముస్లింలకు ఒక విషయాన్ని నేర్పించారు. అదేమిటంటే ఒక ముస్లిం మరొక ముస్లింను కలిసినప్పుడు మొదటి వాడు అస్సు సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్ అని రెండవ వాడి కొరకు ప్రార్థించాలి, అలాగే ఆ రెండవ వాడు ఇతడి కొరకు వా అలైకుమ్ అస్ సలామ్ అని ప్రార్థించాలి. అతడు మీకు సుపరిచితుడైనా, అపరిచితుడైనా. దీని అర్థం నీ పై అల్లాహ్ యొక్క శాంతి మరియు శుభాలు వర్షించుగాక. ఈ విశ్వంలో ఉన్న దాదాపు 170

కోట్ల మంది ముస్లిం సోదరులు అందులో 70 కోట్ల మంది వృద్ధులు, చిన్నపిల్లలను ప్రక్కన పెట్టి 100 కోట్లమంది రోజుకు రెండు సారు లెఖ్ఖవేసినా ప్రతీ రోజు 200 కోట్ల సార్లు సలాం సలాం శాంతి శాంతి అని ఒకరికోసం మరొకరు ప్రార్థిస్తున్న ముస్లింలు ఉగ్రవాదులు, వారికి కనిపించిన ప్రతి ఒక్కడి సుఖశాంతుల కొరకు ప్రార్థించమని నేర్పుతున్న ఈ ధర్మము ఉగ్రవాదాన్ని బోధిస్తుంది అంటే ఇది పచ్చి అబద్ధం. ఇది ఎలాంటి అబద్ధము అంటే ఇస్లాం అనే పదము ఇది అరబీ పదం. ఒక హిందూ సోదరుడ్ని మీరు ఇస్లాం అంటే ఏంటి అని అడిగితే అతడు సరైన అర్థం చెప్పలేడు. ఇస్లాం అంటే తెలుగులో శాంతి. శాంతి అనే పదం ప్రక్కన ఉగ్రవాదం అనే పదం పెడితే ఏమౌతుంది? శాంతి ఉగ్రవాదం, శాంతి తీవ్రవాదం, శాంతి హింస. ఇవి పొంతన లేనటువంటి పదాలు. అలాగే ఇస్లామిక్ టెర్రరిజం, ఇస్లామిక్ తీవ్రవాదం, ఇస్లామిక్ ఉగ్రవాదం అనే పదాలుకూడా అరబి తెలిసినవారు నవ్వుతారు. ఏవిధంగానైతే వేడి వేడి ఐస్‌క్రీమ్, చెల్లటి అగ్ని, నల్లటి చంద్రుడు ఇలాంటి పదాలు వింటే తెలుగు తెలిసినవారు నవ్వుతారు ఇవాళ అరబీ తెలిసిన వారు ఇస్లామిక్ టెర్రరిజం అనే పదాన్ని విని నవ్వుతున్నారు. ఎందుకంటే ఇస్లాం అంటేనే శాంతి. ఏ ధర్మమైతే ముస్లింలు అనుసరిస్తున్నారో, ఏ ధర్మమైతే ముస్లింలు అవలంభిస్తున్నారో ఆ ధర్మం పేరే శాంతి. ఈ శాంతి అశాంతిని బోధిస్తుందా? ఇది ఎట్టి పరిస్థితుల్లో కాదు. వాస్తవానికి ఇస్లాం మానవాళికి ఏమని బోధిస్తుందంటే (దివ్య ఖుర్‌ఆన్ 49: 13) "ఓ మానవులారా ! మిమ్మల్ని ఓకే పురుషుని నుండి, ఒకే స్త్రీ నుండి మేము సృష్టించాము. మీరు ఒకరినొకరు పరిచయం చేసుకోవడానికి మిమ్మల్ని జాతులుగాను, తెగలుగాను చేశాము. వాస్తవానికి మీలో అందరికంటే భయభక్తులు కలిగినవారే అల్లాహ్ దృష్టిలో గౌరవ పాత్రులు". ఈ విశ్వంలో ఉన్న మానవులందరూ వారు ముస్లింలైనా, హిందువులైనా, క్రైస్తవులైనా, సిక్కులైనా, జేన్లు అయినా, ఆస్తికులైనా, నాస్తికులైనా, దేవిడ్ని విశ్వసించేవారైనా, విశ్వసించనివారైనా అందరికీ తల్లి, తండ్రి ఎవరంటే? ఆది దంపతులైన ఆదం మరియు హవ్వా అలైహిముస్సలామ్. అంటే ఒక హిందు ఒక ముస్లింకు రక్త సంబంధికుడు, ఒక క్రైస్తవుడు ఒక ముస్లింకు రక్త సంబంధికుడు అని అంతిమ దైవ గ్రంధమైన ఖుర్‌ఆన్ చెబుతుంది. మనం అందరం ఒకే తల్లి సంతానం, మనం రక్త సంబంధికులం, మనం అంతా అన్నదమ్ములం. ఇంత సమానత్వాన్ని బోధించిన ఇస్లాం ఉగ్రవాదాన్ని బోధిస్తుందా అంటే ఇది పచ్చి అబద్ధం. ఈ విషయాన్ని బోధించిన తరువాత అల్లాహ్ అంటున్నాడు "ఇన్న అక్రమకుమ్ ఇందల్లాహి అత్‌కాకుమ్". వాస్తవానికి మీ అందరిలో దైవభీతి, పాపభీతి కలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవ పాత్రుడు. ఇస్లాంలో రాజు అయినా రైతు అయినా ఒకే వరుసలో నిలబడి నమాజు చేస్తాడు. స్పెషల్ దర్శనాలు అంటూ ఏమీ ఉండవు. 18వ శతాబ్దంలో నల్లవారికి, తెల్లవారికి మధ్య భయంకరమైన యుద్ధాలు జరిగాయి. కాని ఇస్లాం ఏమంటుందంటే సర్వమానావాళ్ళు ఒకే జంట సంతానం. ఇంకా ఇస్లాం అన్ని మతాలవారిని సంబోదిస్తు ఏమంటుందంటే (ఆలే ఇమ్రాన్: 3: 64) "ఓ గ్రంధ ప్రజలారా ! మాకూ, మీకు మధ్య సమానమైన విషయము వైపుకు రండి."

ఈ ఖుర్‌ఆన్ సమస్త మానవాళికి ఒక త్రాటివైపుకు ఆహ్వానిస్తుంది. మీలో విబేధాలు ఉండవచ్చు కాని సమాంతరమైన విషయాలవైపుకు రండి అని మనల్ని ఆహ్వానిస్తుంది. ఆ సమంతరమైన

విషయం ఏమిటి? మనందరికి దేవుడు ఒక్కడే. హిందువులైనా, ముస్లింలైనా, క్రైస్తవులైనా మనందరి దేవుడు ఒక్కడే అని నమ్ముతారు. దేవుడు ఒక్కడే అనే విషయాన్ని కేవలం ఖుర్ఆన్ మాత్రమే బోధించడంలేదు, హైందవ గ్రంధమైన ఋగ్వేదం 8:1:1 లో "ఓ మిత్రులారా ! ఆ ఏకైక దైవాన్నే ఆరాధించండి, అప్పుడు మిమ్మల్ని ఏ బాధా బాధించదు" అని చెప్పబడింది. ఇంకా శ్వేతాశ్వేతరోప్పనిషత్: 3:2 లో "ఈ సమస్త లోకాలను సృష్టించి పాలించే దేవుడు వాస్తవానికి ఒక్కడే. రెండవ వాడిగా చేయడానికి ఆయన ప్రక్కన మరొకడు లేడు" అంటూ ఏకదైవారాధనను బోధించినట్లు మనకు కనబడుతుంది. (మరిన్ని ఆధారాల కొరకు ప్రముఖ ధర్మాలలో వాస్తవ దైవ భావన అన్న పుస్తకాన్ని చూడండి).

ఇక బైబిల్‌ని పరిశీలిస్తే మార్కు 12:29 లో "ఓ ఇశ్రాయీల్ వంశీయులారా ! మన దేవుడైన ప్రభువు అద్వితీయుడు" అని ఉంటుంది. మరి అందరూ కలిసి ఆ ఒక్క దైవాన్నే ఆరాధిస్తే సమాజంలో శాంతి వర్ధిల్లుతుందని దివ్య ఖుర్ఆన్ సర్వ మానవాళిని ఆహ్వానిస్తుంది. ఇక రెండవ విషయం ఏమిటంటే "వలా నుష్‌రిక బిహీ షైఅన్" ఆ దైవానికి సహవర్తులుగా ఎవ్వరినీ నిలబెట్టకూడదు. ఈ విషయం కేవలం ఖుర్ఆన్ మాత్రమే చెప్పడం లేదు. హైందవ మత గ్రంథమైన యజుర్వేదం: 40: 9 లో ఇలా ఉంటుంది: "చీకటిలో ప్రవేశిస్తారు ఎవరైతే సంభూతి కాని వాటిని (అంటే సృష్టిని గాలి, నీరు మెదలగు) పూజిస్తారో, మరి యవరైతే మానవుడిచే తయారుచేయబడిన ప్రతిమలను ఆరాధిస్తారో వారు అంతకంటే మించిన నరకానికి వెళ్ళిపోతారు'. అలాగే బైబిల్ యిర్మియా గ్రంధము 17: 5 లో "నరులను ఆశ్రయించి శరీరులను తనకాధారముగా చేసుకొనుచు తన హృదయమును యహోవా మీద నుండి తొలగించుకొన్న వాడు శాపగ్రస్తుడు" అని దైవానికి సహవర్తులుగా ఎవ్వరినీ నిలబెట్టకూడదని ఒకే దైవాన్ని ఆరాధించాలి అని బోధించినట్లు మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇలా అందరూ ఒకే దైవాన్ని విశ్వసించి, బహుదైవారాధనను మానేస్తే మానవాళి ఒక త్రాటిపైకి వస్తుంది, సమాజంలో శాంతి వర్ధిల్లుతుంది అని ఖుర్ఆన్, గ్రంధ ప్రజలందర్ని ఆహ్వానిస్తుంది. ఇంకా ఖుర్ఆన్‌లో మానవ ప్రాణం ఎంత విలువైనదో అంత వివరంగా చెప్పిన ఏ గ్రంధం ఈ విశ్వంలో లేదు. సూరే బనీ ఇస్రాయీల్ 17: 33 మరియు అన్‌ఆమ్ 6: 151 సత్యం ఆధారంగా తప్ప అల్లాహ్ పవిత్రంగా నిర్ణయించిన ఏ ప్రాణాన్ని మీరు హతమార్చకండి అని మానవాళికి బోధించడం జరిగింది. భారత రాజ్యంగ చట్టం ఆర్టికల్: 21 లో ఏముందంటే ఏ ఒక్క మానవుడ్ని అతని ప్రాణ హక్కు నుండిగాని అతని స్వాతంత్ర్యము నుండి గాని వేరు చేయడానికి వీలు లేదు. చట్టపరమైన చర్యలు ద్వారా మాత్రమే చేయవచ్చు. ఇదే విషయాన్ని 1400 సంవత్సరాలు ముందే ఖుర్ఆన్‌లో తెలియజేయడం జరిగింది. అంత కంటే గొప్ప విషయం సృష్టికర్త అయిన అల్లాహ్ దివ్య ఖుర్ఆన్ సురే మాయిదా:32 లో తెలియజేస్తున్నారు: ఒక మానవుడ్ని చంపినవాడు, సమస్త మానవులను చంపినవాడితో సమానం, ఒక మానవుడి ప్రాణం కాపాడినవాడు సమస్త మానవుల ప్రాణాలు కాపాడిన వాడితో సమానం. మరి మానవ ప్రాణానికి ఇంత విలువ కట్టిన ఈ ధర్మం "మీరు ఎవర్ని పడితే వాడ్ని చంపండి, మీరు మసీదులో నమాజు చేసే వార్ని చంపండి, విహారం కోసం వచ్చిన వార్ని చంపండి, కనిపించిన వాడ్ని కత్తితో పొడిచి చంపండి అని భోధిస్తుందా? అంటే ఇస్లాం అలాంటి విషయాల్ని బోధించదు. అలా

బొధించినట్లు ఎక్కడ కూడా ఎటువంటి ఆధారము మనకు లభించదు. మరియు ఎవరైనా హత్య చేయబడితే, ఎవరైనా చనిపోతే వారి యొక్క బంధువులు కొన్ని రోజులు ఏడుస్తారు, ఆ తరువాత మర్చిపోతారు. కాని ఖుర్ఆన్ ఏమంటుందంటే సూరే అత్ తక్వీర్: 81 : 7,8 "సజీవంగా పాతిపెట్టబడిన బాలికను ఏ అపరాధంగా నీవు హత్య చేయబడ్డావు?" అని అల్లాహ్ ప్రళయ దినాన ప్రశ్నిస్తాడు. హత్యచేయబడిన వారికి న్యాయం చేస్తాడు. అమాయకులను హతమార్చిన వారిని నరకంలో శిక్షిస్తాడు. ఎవరైనా అన్యాయంగా హత్య చేయబడితే ఒకవేళ అతడు పట్టుబడితే చట్టం అతడ్ని శిక్షిస్తుంది, పట్టుబడకపోతే అందరూ మర్చిపోతారు, మనం కూడా మర్చిపోతాం. కాని ఆ యొక్క తీర్పుదిన చట్టం, పరలోక చట్టంలో సృష్టికర్త అయిన అల్లాహ్ చనిపోయినవారికి ప్రాణం పోసి నిలబెట్టి ఏ కారణంగా నీవు హత్య చేయబడ్డావు? నిన్ను చంపింది ఎవరు అని పరలోకంలో ప్రశ్నిస్తాడని ఖుర్ఆన్ చెబుతుంది. అంటే మీరు ఇక్కడ హత్య చేస్తే అక్కడ పట్టుబడతారని బోధించిన ఈ ధర్మం ఎవర్ని పడితే వార్ని చంపండి అని చెబుతుందా అంటే ఇది పచ్చి అబద్ధము తప్ప మరేమీ కాదు. మరియు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఏమి చెప్పారంటే: "మహాపాపాలలో ఒక పాపం అన్యాయంగా హత్య చేయడం". ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి బోధనలు మీరు వింటే ఆశ్చర్యపోతారు. అదేమిటంటే ప్రవక్త ముహమ్మద్ వారు అంటున్నారు తన పొరుగువాడు ఆకలిగా ఉండి తను మాత్రం కడుపు నిండా భుజించినట్లైతే ఆ వ్యక్తి ముస్లిం కాజాలడు. పొరుగువారు ఎవరు? పొరుగు ముస్లిం అని చెప్పలేదు. హదీసులో పొరుగువారు అంటే 40 ఇళ్ళవరకు అందరూ పొరుగువారే అని తెలుస్తోంది. వారు హిందువులే కావొచ్చు, వారు క్రైస్తవులే కావొచ్చు. పొరుగువారు ఆకలిగా ఉండి నీవు మాత్రం కడుపునిండా భుజిస్తే నీవు అసలు ముస్లిమే కాదు అని బోధించిన ఈ ధర్మము పొరుగువారిని కత్తితో పొడిచి చంపు అని బోధిస్తుంది అంటే ఇది పచ్చి అబద్ధం. మరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఏమన్నారంటే "ఆ వ్యక్తి ముస్లిం కాజాలడు, ఆ వ్యక్తి ముస్లిం కాజాలడు. ఆ వ్యక్తి ముస్లిం కాజాలడు. అకడున్న శిష్యులు ఓ ప్రవక్తా ! ఏ వ్యక్తి ముస్లిం కాజాలడు? అని అడిగితే ఎవరివల్లైతే పొరుగువారు అశాంతికి గురౌతారో ఆ వ్యక్తి ముస్లిం కాలేడు అని చెప్పారు. అంటే పొరుగువారికి మన ప్రవర్తన ద్వారా మన విధానం ద్వారా అశాంతి కలిగితే నువ్వు అసలు ముస్లివే కాదు అని చెప్పిన ఈ ధర్మం పొరుగువారిని చంపండి, పొరుగువానిపై బాంబులు విసరండి అని బోధిస్తుందా? అంటే ఇది ఎంత మాత్రం ఇస్లాం బోధన కాదు. అలాగే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఏమి చెప్పారంటే: మీరు దారిలో వెళ్తుంటే ఏదైనా ముళ్ళు లెదా గాజు పెంకు కనబడితే దాన్ని తీసివేయండి. ఎందుకంటే మీ తరువాత వచ్చేవారికి అది హాని కలిగిస్తుంది. ఇలా చేస్తే మీరు అల్లాహ్ దృష్టిలో ప్రీతి పాత్రులౌతారు. మీకంటూ ఒక పుణ్యం వ్రాయబడుతుంది". ఎవరో అపరిచిత వ్యక్తికి ముళ్ళు గుచ్చుకోవడం కూడా సహించనటువంటి ధర్మము మీరు కత్తుల్తో పొడిచి చంపండి, బాంబులేయండి అని చెబుతుందా? ఇది పచ్చి అబద్ధము తప్ప మరేమీ కాదు. కారుణ్యమూర్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఏమి చెప్పారంటే ఒక వ్యభిచారము చేసే స్త్రీ దాహముతో తహతహ లాడుతున్న కుక్కపై జాలి చూపి దాని దాహాన్ని తీర్చినందుకు దైవం ఆమె పాపాలను క్షమించి

ఆమెను స్వర్గానికి పంపించాడు. సమాజులు ఆచరించే మరో స్త్రీ, పిల్లి పాలుతాగుతుందని దాన్ని దౌర్జన్యంగా బంధించి దాన్ని ఆకలితో ఆలమటిస్తూ ప్రణాలు విడిచేలా చేసింది. దీని కారణంగా దైవం ఆగ్రహించి ఆమెను నరకములో శిక్షించింది". ఇంత సున్నితమైన విషయాలను చర్చించిన ధర్మము ఎవర్ని పడితే వార్ని చంపండని అంటుందంటే అది మీడియా యొక్క దుష్ప్రచారము తప్ప మరేమీ కాదు. మరి కారుణ్యమూర్తి మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవితంలో క్షమాగుణాన్ని మనం చూసినట్లైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మక్కా నుండి దాదాపు 60 మైళ్ళ దూరంలో ఉన్న తాయిప్ పట్టణానికి వెళ్ళారు. దైవ సందేశాన్ని చెప్పాలని అక్కడికి వెళ్ళిన తరువాత అక్కడి జాతి నర్దార్లు దైవ సందేశాన్ని తిరస్కరించారు. తిరస్కరించడమే కాకుండా ఆ ఊరిలో ఉన్న యువకుల్ని మీరు ముహమ్మద్‌ని రాళ్ళతో కొట్టండి అని ప్రేరేపించి పంపించారు. వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని రాళ్ళతో కొట్టుకుంటూ ఊరి బైటకు తరిమేశారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు రక్తసిక్తమై పోయారు. ఆయన శరీరంలో గాయమవ్వనటువంటి స్థలము ఏదీ లేదు. అంతగా రక్తశిక్తమైన ఆయన స్పృహ తప్పి పడిపోయారు. అప్పుడు దైవం తరుపు నుండి జిబ్రయీల్ దైవ దూత ప్రత్యక్షమై ఓ దవ ప్రవక్తా ! మీరు ఆజ్ఞాపించండి, ఈ రెండు పర్వతాల మధ్య మేము ఈ ప్రజల్ని నలిపేసి సర్వనాశనం చేస్తాము అని చెప్పడం జరిగింది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి అక్కడ శిక్షించే పూర్తి అధికారము ఇవ్వబడింది. కాని ఊహించండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు పూర్తి రక్తశిక్తమయ్యారు. ఎంత రక్తసిక్తమయ్యారంటే వారు వేసుకున్న చెప్పులువారి రక్తము వల్ల వారి పాదాలకు అంటుకుపోయాయి. అంత రక్తం ఆయన పాదరక్షకములలో చేరిపోయింది. అలా స్పృహతప్పి పడిపోయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అంటున్నారు "నేను వీర్ని క్షమించివేస్తున్నాను. వీరు కాకపోయినా వీరి తరువాత వచ్చేవారైనా ఇస్లాం గురించి తెలుసుకుంటారు". అలాంటి వ్యక్తి, అలాంటి ప్రవక్త ఉగ్రవాదాన్ని బోధిచారంటే అది ముమ్మాటికి అబద్ధము. అంతేకాదు అంతకంటే గొప్ప సందర్భము మరొకటి ఎదురైది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మక్కా పట్టణంలో 13 సంవత్సరాల పాటు ఇస్లాం ధర్మాన్ని బోధించారు. ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి, ఒకే దైవాన్ని విశ్వసించిన కారణంగ ముస్లింలను 13 సంవత్సరాల వరకు ఎన్నో ఇబ్బందులకు, సమస్యలకు గురిచేశారు. వారిపై దౌర్జన్యం జరిగింది, వారికి తినడానికి ఏమీ ఇవ్వలేదు, మూడు సంవత్సరాల పాటు సంఘ బహిష్కరణ చేశారు. కొంత మందిని చంపేశారు. ఇలాంటి ఘోరమైన సందర్భములో దైవాదేశం ప్రకారం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తమ అనుచరులతోపాటు మక్కా నగరాన్ని విడిచిపెట్టి మదీనా నగరానికి వలస వెళ్ళిపోయారు. అక్కడికి వెళ్ళిన తరువాత ఈ దుర్మార్గులు అక్కడికి కూడా వచ్చి ఇబ్బందులు పెట్టారు. అరబ్ దేశ తెగలన్నిటినీ తీసుకొని మొత్తం మదీనా నగరాన్నే చెరిపేయాలనుకున్నారు. ముస్లింలు గత్యంతరము లేక మదీనా నగర నలువైపుల నుండి చుట్టుముట్టిన సైన్యాలను మదీనాలో ప్రవేశించనివ్వకుండా మదీనా చుట్టూ పెద్ద పెద్ద గోతులు త్రవ్వి, తమని తాము మదీనా లో నిర్భంధించుకొని నెలల పాటు

